www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 232 | మంగళవారం | 21- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## పేదల ఆశలు నిరాశలేనా...!




3

## మహాకుంభ్‌మేళాలో పేలిన సిలిండర్



తొలిఅడుగు, యుపి: మహాకుంభ్ మేళాలో ఆదివారం సిలిండర్ పెద్ద అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 19లో 18 గుడారాలు దగ్ధం అయ్యాయి. అయితే ఈ దుర్ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. 18 గుడారాలకు మంటలు పాకడంతో వెంటనే 15 అగ్నిమాపక శకటాలను తరలించామని, మంటలను ఆర్పేశామని కుంభ్‌మేళా

2

## రేపటి కేటీఆర్ నల్లగొండ పర్యటన రద్దు



తొలిఅడుగు, : హైదరాబాద్ : రేపటి కేటీఆర్ నల్లగొండ పర్యటన రద్దు అయింది. కాగా, కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. పోలీసుల అనుమతి విషయంలో ఇప్పుడే జోక్యం చేసుకోలేమని హైకోర్టు తెలిపింది. ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల నేపథ్యంలో బందోబస్తు ఇవ్వలేమని.. 26 తర్వాత రద్దీ ప్రాంతంలో కాకుండా అనువైన ప్రాంతంలో సభ నిర్వహించుకునేందుకు అభ్యంతరం లేదనే వాదనలు విన్న హైకోర్టు బీఆర్ఎస్ నేతల లంచ్ మోషన్ పిటీషన్‌ను 27కు వాయిదా వేసింది.

## చంద్రబాబు ముందే టీజీ భరత్ సంచలన వ్యాఖ్యలు



2

## కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషికి జీవితఖైదు




తొలిఅడుగు, : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్‌జీకార్ వైద్య కళాశాల ట్రెయినీ డాక్టర్‌పై లైంగిక దాడి, హత్య కేసులో కోల్‌కతా కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో అరెస్టయిన సంజయ్ రాయ్ ను న్యాయస్థానం శనివారం దోషిగా తేల్చిన విషయం

2

## మార్చి నుంచి నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తాం




2

## అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై కాల్పులు



తొలిఅడుగు, హైదరాబాద్ : అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో చైతన్యపురికి చెందిన రవితేజ మృతి చెందాడు. అతని మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మాస్టర్స్ చదివేందుకు 2022లో రవితేజ అమెరికా వెళ్లినట్లు సమాచారం.

## బాబా రామ్‌దేవ్‌పై అరెస్ట్ వారెంట్



తొలిఅడుగు, : తిరువనంతపురం : పతంజలి ఆయుర్వేద్ ప్రజలను తప్పు దోవపట్టించే ప్రకటనలు ఇస్తోందని దాఖలైన ఫిర్యాదుపై కేరళలోని పాలక్కడ్

2

## దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు

- రేవంత్ బృందానికి ఘన స్వాగతం పలికిన ప్రవాసులు



తొలిఅడుగు, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఈ రోజు ఉదయం స్విట్జర్లాండ్? లోని జ్యూరిచ్? కు చేరుకుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి బృందానికి జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు సారథ్యంలోని ప్రతినిధి బృందం కూడా అదే సమయంలో అక్కడికి చేరుకుంది. జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు, మంత్రులందరూ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల బృందాలు ఫొటోలు దిగారు. దావోస్ సదస్సు తొలి రోజున పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమవుతారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్య స్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే నిర్దిష్టమైన భవిష్యత్తు ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగానే భారీ పెట్టుబడుల లక్ష్యంతో పలు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరుపనుంది.

## రికార్డు సృష్టించిన ఇండియన్ ఆర్మీ



తొలిఅడుగు, : ఈ నెల 26న జరిగే 76వ గణతంత్ర దినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతోపాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న

2

# డీజేఎఫ్ 4 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**– గోడ పత్రికను విడుదల చేసిన మాజీ ఎంపీపీ నరసింహులు**



తొలిఅడుగు, హత్నూర, జనవరి 20 : హత్నూర మండలం డెమోక్రటిక్ జర్నలిస్టుల ఫెడరేషన్ యూనియన్ 4వ మహాసభలు వరంగల్ జిల్లాలో జనవరి 24న జరుగనున్నాయి. ఈ సభలను జర్నలిస్టులు సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు వరిగుంతంశంకర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యల పైన పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చిన్న పెద్ద పత్రికలు అని తారతమ్యం లేకుండా అన్ని పత్రికలను ప్రభుత్వం సమానంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజే ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ నగేష్, విష్ణు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్జాగా అక్రమ మట్టి దందా...!

**– అసైన్డ్ భూముల్లో తవ్వకాలు – రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం**





తొలిఅడుగు, హత్నూర, జనవరి 20 : హత్నూర మండలం మండలంలోని వివిధ గ్రామాలలో చెరువుకుంటల అసైన్డ్ భూముల్లో మొరం మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాసాల మల్కాపూర్ గ్రామాలలో చెరువుల్లో కుంటల్లో అసైన్డ్ భూములలో లక్ష్యంగా చేసుకొని మట్టి తవ్వకాలు జోరుగా జరగటం సర్వ సాధారణంగా మారింది గ్రామాలలో అడ్డు అదుపు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి సంక్రాంతి సెలవు రోజుల్లో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు రెచ్చిపోతూ పదుల సంఖ్యలో టిప్పర్లు ,ట్రాక్టర్ల ,సహాయంతో యెదేచ్ఛగా మొరం మట్టిని తరలిస్తున్నారు చెరువు కుంటలు ప్రభుత్వం భూముల్లో జెసిబి లతో మట్టిని ఇష్ట సారంగా తోడేస్తూ మట్టి మాఫియా సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా కొందరు రాజకీయ నాయకుల ప్రమేయంతో బడరియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ కొనుగోలు చేసిన భూముల్లో చదును చేసుకోవడం కోసం అమాయక ప్రజల నుంచి చెరువులో అసైన్డ్ భూముల్లో నుండి మట్టిని తరలిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు తెలిపారు చెరువుల నుండి నల్లమటిని ఇటుక బట్టీలకు అనుమతులు లేకుండా నల్ల మట్టిని రవాణా ఎలా చేస్తారని అంటున్నారు మట్టి ఒక ట్రాక్టర్ 800 నుండి 1000 రూపాయల వరకు టిప్పర్ కు వచ్చేసి 8 వేల నుంచి 10 వేల వరకు తీసుకుంటున్నారని అంటున్నారు. మొరం 7 వందల నుంచి 8 వందల వరకు బడా వ్యాపారులు రెవెన్యూ అధికారుల అండదండలతోనే మట్టిని మొరంను తరలిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మట్టి మాఫియా ఇదే అదునుగా చేసుకొని రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులను కుంటలను అసైన్డ్ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి


**– రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



తొలిఅడుగు, పాల్వంచ, జనవరి 20 : 4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని, తిరిగి రుణాలు పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, %జమీా% చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ నుండి 4 వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు 35 లక్షల రుణమాఫీ అయిందనీ, తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకము రుణముగా ఇవ్వబడుతుందన్నారు. రైతులు సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు. సొసైటీ ద్వారా ఎంఆర్పీ ధరలకే ఎరువులు పంపిణీలి చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపివేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామ జనార్ధన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూధనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశలు నిరాశలేనా...!

**– పేదల పొట్ట కొట్టడం అధికారులకు న్యాయమేనా.**




తొలిఅడుగు, దమ్మపేట, జనవరి 20 : దమ్మపేట మండలంలోని మల్లారం కాలనీ వద్ద ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ప్రాథమిక దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ స్థలాల్లో కొన్ని రోజులుగా స్థానిక నిరుపేదలు గుడారాలు నిర్మించుకొని నివసిస్తున్నారు. వారిపై మండల రెవెన్యూ, పోలీస్ అధికారులు, వారిపై విచక్షణ రహితంగా దాడులు చేయడం దుర్మార్గం అని సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ పార్టీ నాయకులు అన్నారు. కొన్ని సంవత్సరాలుగా అక్కడ డబల్ బెడ్ రూమ్ స్థలాలు ఉన్నాయని పట్టించుకోని అధికారులు కొంతమంది పేదవాళ్లు గుడారాలు వేసుకుని నివసించగానే, ఇవి ప్రభుత్వ స్థలాలు అని గుర్తు వచ్చాయా అని పార్టీ నాయకులు మండిపడుతున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది సహాయంతో నిరుపేదలు వేసుకున్న గుడారాలను తొలగించడం వారిపై దాడులు చేయడమే కాక, పార్టీ నాయకులు పండూరి వీరబాబు ను మరియు పార్టీ సభ్యులైన కొంతమంది మహిళలు పై అక్రమ కేసులు పెట్టి రోజంతా స్టేషన్లో కూర్చోబెట్టి, ఈ దౌర్జన్యాన్ని సంఘటన మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ చర్యలు ఎంతవరకు న్యాయమైన చర్యలంటూ ప్రభుత్వాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము ప్రశ్నించినారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ పేదలకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకొని వెంటనే ఆ నిరుపేదలకు స్థలాలతో పాటు, ఇల్లు నిర్మించి వాళ్ళని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అ తొడం దుర్గమ్మ, పండూరి వీరబాబు, అనిల్, గంగాధర్, నాగమణి, ముక్తేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలు రాజ్యాధికారం చేపట్టాలి

**– 2 వ రోజు బిసి యుద్ధభేరి సైకిల్ యాత్ర**



తొలిఅడుగు, జనగామ, జనవరి 20 : బిసి రాజకీయ యుద్ధభేరి లో భాగంగా రెండవరోజు సైకిల్ యాత్ర జనగాం జిల్లా చౌరస్తా నుండి భారీ ఎత్తున నాయకులు సైకిల్ యాత్ర చేపట్టారు . ఈ యాత్రకు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజమౌళి మద్దతు తెలిపి యాత్రను ఉద్దేశించి మాట్లాడారు.. బిసి లు రాజకీయంగా ఎదగాలని , 60 శాతం ఉన్న బిసిలు రిజర్వేషన్లలో వెనకపడ్డారని , ముఖ్యంగా రాజకీయ పదవులలో బిసిలు అత్యధిక పోటీ చేసి బిసిల అభ్యున్నతి కి పాటుపడాలని అయన అన్నారు. కార్యక్రమం లో బిసి ఉద్యమ నేత బత్తుల సిద్దేశ్వర్ , నాయకులు వీరస్వామి, శ్రీనివాస్ , నరేష్ , దిలీప్ , సాయి , రమేష్, రాజయ్య , వెంకన్న , శ్రవణ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటులో కోత..

తొలిఅడుగు, : ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ భారత్ వృద్ధిరేటు అంచనాలను తగ్గించేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో వృద్ధిరేటు ఏడు శాతమేనని తేల్చేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023–24) వృద్ధిరేటు 8.2శాతంతో పోలిస్తే తగ్గుముఖం పడుతుందని వ్యాఖ్యానించింది. జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక ధోరణుల నేపథ్యంలో వృద్ధిరేటు అంచనాలు తగ్గిస్తున్నట్లు మూడీస్ పేర్కొంది. అలాగే, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు కొనసాగుతుందని వెల్లడించింది. 2023–24తో పోలిస్తే తలసరి ఆదాయం 10,233 డాలర్లతో 11 శాతం పెరిగింది. ఇంతకు ముందు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వృద్ధి రేటు 7 నుంచి 6.4 శాతానికి పరిమితం అవుతుందని అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2023–24లో జీడీపీ 8.2 శాతంగా నిలిచింది. అంటే గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది వృద్ధిరేటు గణనీయంగా పతనమైంది.

# ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ధర్నా



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 20 : ప్రేమిస్తున్నానని నమ్మించి పెళ్లి చేసుకుంటానని వెంట తిరిగి కాదు పొమ్మనడంతో తట్టుకోలేని ఆ యువతీ ప్రియుడి ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ... బుట్టాయిగూడెం అరుంధతి కాలనీకి చెందిన మర్రి ప్రణీత అదే గ్రామానికి చెందిన ఉంది తినవ్ నవీన్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. మైనార్టీ తీరేంతవరకు ప్రేమ వ్యవహారం సాగించి తనకు (ప్రణీత) 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మించి గత ఏడాది ఇంట్లో నుంచి తీసుకువెళ్లి విజయవాడలోని ఒక ప్రైవేట్ రూమ్ లో ఉంచినట్లు తెలిసింది. అనంతరం బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ లో ఆమె తల్లి ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తన ప్రియుడు నవీన్ ఆమెను అతను ఇంటికి తీసుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. కొన్ని నెలలు ప్రియుడు ఉందర్తి నవీన్ ఆమెతో సహజీవనం చేశాడని ఆ తరువాత పెళ్లి చేసుకోమని అడగగా తన కుటుంబీకులు ఒప్పుకోవడం లేదని నీవు నీ ఇంటికి వెళ్ళిపోతే మంచిదని ఆమెని హెచ్చరించి నడి రోడ్డు పైన విడిచి పెట్టేసాడని ఆమె విలపించింది. నువ్వంటే సచ్చే అంత ఇష్టమని, నువ్వు లేకపోతే బతకలేను అంటూ అనేక మాయమాటలతో నమ్మించాడని తెలిపింది. పెళ్లి చేసుకుంటానంటూ తన వెనక తిరిగి ఇప్పుడు వాళ్ల కుటుంబ పెద్దలు ఒప్పుకోవడం లేదని పెళ్లికి నిరాకరించినట్లు ఆమె వివరించింది. తీరా పెళ్లి చేసుకోవాలని ఆమె నిలదీయడంతో ఆమెపై దుర్భాషలాడి, తన వెంట వచ్చిన ఆమె తల్లితో పాటు కుటుంబ సభ్యులపై నవీన్ కుటుంబీకులు దాడి చేసి బయటకు నెట్టేశారని ఆమె వివరించింది. ఆమెను వదిలించుకునేందుకు కుట్ర చేస్తూ తనను మానసికంగా వేధిస్తున్నారని ఆమె వాపోయింది. దీంతో తాను మోసపోయానని తెలుసుకొని సోమవారం నవీన్ ఇంటి ముందు ధర్నాకు దిగింది. తనను పెళ్లి చేసుకునే అంతవరకు ఇక్కడ నుండి వెళ్లేది లేదంటే భీష్మించుకుంది. తనకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కొనసాగిస్తానని ప్రణీత వివరించింది.

# తడకలపూడి వద్ద రోడ్డు ప్రమాదం : వ్యక్తి మృతి




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 20 : జంగారెడ్డిగూడెం వైపు నుండి ఏలూరు వైపునకు ఏపీ 37 డీఏ 8 6 7 3 స్ప్లెండర్ పై వెళు ్తండగా తడికలపూడి సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదం జరుగుగా, అంబులెన్స్ లో ఏరూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తడికప్పుడు ఎస్సై చెన్నారావు తెలిపారు. వ్యక్తి వయసు సుమారు 32 సంవత్సరాలు ఉంటుందని ఈ వ్యక్తి ఊరు పేరు వివరాలు తెలిసినవారు వెంటనే తడికలపూడి పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు.

# పురుగుమందు కలిపిన నీరు తాగి పశువుల మృతి

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 20 : కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామంలో ఏడు పశువులు ఆదివారం సాయంత్రం మృతి చెందాయి. పురుగుమందు కలిపిన కలుషిత నీరు తాగి మూడు గేదెలు రెండు ఆవులు రెండు దూడలు చనిపోయాయని బాదిత రైతు ఒట్టిపోలు సాయిబాబు తెలిపారు. చనిపోయిన పశువులు విలువ సుమారు నాలుగున్నర లక్షల రూపాయలు ఉంటుందని పశువుల పై వచ్చే ఆదాయమే జీవనాధారంగా బ్రతుకుతున్నామని ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.



# పరవాడ నూతన డిఎస్పీగా విష్ణు స్వరూప్ బాధ్యతలు స్వీకరణ



తొలి అడుగు, పరవాడ, జనవరి 20: పరవాడ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ గా వి.విష్ణు స్వరూప్ బాధ్యతలు తీసుకున్నారు. ఇంత వరకు ఇక్కడ పని చేసిన డీఎస్పీ కేవీ సత్యనారాయణ ను రిలీవ్ చేశారు. నూతన డీఎస్పీ ని పరవాడ, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి సి ఐ లు, సబ్ డివిజన్ లోని ఎస్సైలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ పరిస్థితులను త్వరగా అవగాహన చేసుకొని సిబ్బంది అందరితో కలిసి నేరాలను తగ్గించడానికి ప్రజలకు పోలీసు సేవలను సమర్ధవంతంగా అందించడానికి కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ విష్ణు స్వరూప్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# చెరువు అభివృద్ధిని పరిశీలించిన రాష్ట్ర అధికారుల బృందం

తొలి అడుగు, జీలుగుమిల్లి, జనవరి 20 : మండల కేంద్రం జీలుగుమిల్లి ఊర చెరువు అభివృద్ధిని రాష్ట్రస్థాయి అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. 2019 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు నిధులతో ఏపీఐఐఏటీపీ పథకంలో ఈ చెరువు అభివృద్ధి కోసం తూములు పునర్నిర్మాణం, చెరువుగట్టు బలోపేతం తదితర అభివృద్ధి పనులు ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టడం జరిగింది. ఈ పనులు పరిశీలించేందుకు ఈనెల 24వ తేదీన ప్రపంచ బ్యాంకు బృందం రానున్న దృష్ట్యా స్టేట్ టీమ్ పరిశీలనకు వచ్చినట్లు సహాయ సంస్థ సేవా సంస్థ ప్రతినిధి సత్యనారాయణ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి అధికారులకు గట్టు వల్ల ఉపయోగాలు, ఆయకట్టు రైతులకు కలిగిన ప్రయోజనాలు, భూగర్భ జలాల పెరుగుదల తదితర ప్రయోజనాలు గురించి స్థానిక రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రేవతి (విజయవాడ), గ్రౌండ్ వాటర్ జెడి శాస్త్రి, డీఈ వరప్రసాద్, హార్టికల్చర్ అధికారి సుబ్బారావు, సీబీ ఎక్స్పర్ట్ శశికిరణ్, రైతులు చిర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# 22 న పరవాడలో రెడ్డి వారి గుండాలమ్మ తీర్దం

తొలి అడుగు, పరవాడ, జనవరి 20 : మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో రెడ్డి వారి గుండాలమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవాన్ని ఈ నెల 22వ తేదిన బుధవారం నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ పెద్దలు రెడ్డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేసారు. అదే రోజు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంత్రం అమ్మవారి తీర్ధ మహోత్సవాన్ని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి తీర్ధ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటి వారు కోరారు.



# భారత్ వృద్ధి మందగిస్తోంది

తొలిఅడుగు, : భారత ఆర్థిక వ్యవస్థ మందగించడంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. వినిమయ డిమాండ్‌లో పతనం చోటు చేసుకుంటుందన్నారు. బడ్జెట్ కు ముందు రాజన్ మధ్యతరగతి ప్రజల గురించి ఆందోళన వ్యక్తం చేయడం విశేషం. "దేశంలో డిమాండ్ వినియోగం బలంగా లేదు. మధ్యతరగతిలో ఎగువ శ్రేణీ తప్పా.. ఉద్యోగాల కొరత కారణంగా దిగువ మధ్యతరగతి ప్రజలు బాధపడుతున్నారు. సమస్య ఇప్పటికీ అలాగే ఉంది." అని రాజన్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 2024-25లో భారత జిడిపి 6.4శాతానికి పరిమితమై.. నాలుగు నెలల కనిష్టానికి పడిపోనుందని ఇటీవల కేంద్ర గణంకాల శాఖ (ఎన్‌ఎస్‌ఒ) అంచనా వేసింది. గడిచిన జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో ప్రయివేటు వినిమయ డిమాండ్ 6 శాతం తగ్గిందని అంచనా. ఇంతక్రితం త్రైమాసికంలో 7.4 శాతంగా ఉంది. 'మనం ఒక విధమైన సర్దుబాట్లకు వచ్చాము స్థిరమైన వృద్ధి స్థాయి వైపు కదులుతున్నాము. ఇది 6 శాతం పరిధిలో ఉంది. ఇది కొత్త విషయం కానప్పటికీ ఆందోళన కలిగిస్తుంది. ఎందుకంటే 6 శాతం మనకు సరిపోదు. మనకు మరింత మెరుగైన వృద్ధి అవసరం. జనాభా డివిడెండ్‌కు అనుగుణంగా ఫలితాన్ని పొందాలి" అని రాజన్ పేర్కొన్నారు. గడిచిన ఐదు త్రైమాసికాలుగా పట్టణ డిమాండ్ తగ్గుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలు నిత్యావసరాలపై కూడా తక్కువ ఖర్చు చేస్తున్నాయి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

బహుజనులు రాజకీయ బానిసలేనా!

భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినా ఎన్నో విషయాలలో మార్పు కానరాకుండానే ఉంది. కాలంతో పాటు శాస్త్ర, సాంకేతికపరమైన అంశాలలో అనేక వినూత్నమైన సంస్కరణలు జరుగుతున్నాయి. కానీ జనాభాలో దిక్సూచిగా, అనేక కులవృత్తులకు పునాదిగా, అన్ని వర్గాలను ఆదరించే జనక్షేత్రమైన బహుజనుల జీవితాలలో మాత్రం ఎలాంటి నూతన మార్పులు చోటుచేసుకోవడంలేదు. తరాలు మారుతున్నా బహుజన జాతుల తలరాతల్లో మాత్రం ఎలాంటి కొత్త సంస్కరణలకు బీజం పడటం లేదు. వందల సంవత్సరాల క్రితం నుండి వంశపారంపర్యంగా వస్తున్న కులవృత్తులనే నమ్ముకుని తమ జీవితాలను వెళ్లబుచ్చుతున్నారు. బహుజనుల జాతులు ఎన్నో సంవత్సరాలుగా సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా చతికలపడి సతమతమవుతున్న విషయం గ్రహించిన పాలక పక్షాలు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నాయి. దాదాపు 300 సంవత్సరాల క్రితమే బహుజన కులాలు అగ్రవర్ణాల ఆగడాలకు, అఘాయిత్యాలకు ఆగమవుతుంటే అందరినీ ఏకతాటిపై సంఘటితం చేసి భూస్వాముల, పెత్తందారుల అధిపత్యాన్నీ బద్దలుకొట్టి, నిజాం పాలకుల గుండెల్లో రైలు పరిగెత్తించిన సర్వాయిపాపన్న గౌడ్ ఆత్మవిశ్వాసం, బహుజనుల బతుకుల్లో మార్పుకై యుద్ధం చేసిన వీరుడు బత్తిని మొగిలయ్యగౌడ ధీరత్వం ఇలా ఎంతో మంది బహుజనయోధుల చరిత్రలు ఉన్న ఈ అణగారిన వర్గాలకు ఐక్యత రాకుండానే ఉంది. దీనికి కారణం ఎవరూ అనేది అంతుచిక్కని ప్రశ్నగానే మిగులుతుంది! బహుజన జాతి అంటే గౌడ, మంగళి, కుమ్మరి, కమ్మరి, ముదిరాజులు, రజకులు ఇలా చెప్పుకుంటే దాదాపు వందకు పైగా కులాల క్షేత్రం. కులవృత్తిలో తమ బతుకుదెరువును వెతుక్కుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న నిరుపేదల సమూహం. జ్యోతిరావు ఫూలే, పెరియార్ ఇలా ఎంతో మంది మేధావులు, విజ్ఞావంతులు ఎన్నో సామాజిక, సిద్ధాంతపరమైన పోరాటాలు చేసిన బహుజనుల బతుకుల్లో వెలుగులు పూర్తి స్థాయిలో రాలేదు. జనాభాలో 25 శాతానికి పైగా ఉన్న బహుజనుల ఉనికి ఏ చోట పూర్తి స్థాయిలో ఉండకపోవడం చాలా బాధాకరం. కేవలం ఓట్ల, సీట్ల ప్రాతిపదికనే బహుజన వర్గాలను బానిసలుగా మార్చి అవసరానికి వాడుకొని అగ్రవర్ణాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల వేళ వందల హామీలు ఇస్తూ బహుజన జాతుల మద్దతును కూడగట్టుకొని ఆ తర్వాత హామీల ఆచూకీ లేకుండా చేస్తున్నారు. బహుజనులను కేవలం అగ్రవర్ణాల ఆధిపత్యానికి బాటలు వేసే ఓట్ల బానిసలుగా చూస్తున్నారే తప్ప వారి తరాల ఉన్నతికి, సంక్షేమానికై ఎవరూ ప్రణాళికలు చేయడం లేదు. బహుజనుల ఒక్కో కులానికి ఒక్కో కులసంఘం ఉంది. అవన్నీ ఏకతాటిపైకి వచ్చి సమష్టి కృషితో పోరాటాలు చేస్తేనే బహుజనుల్లో మార్పు తథ్యమని బిసి మేధావుల అభిప్రాయం. అగ్రవర్ణాలు తమ రాజకీయ భవిష్యత్తుకు బిసిలను బలగాలుగా చూస్తున్నారు. ఆ బలగాలు రాజ్యాధికార బావుటాను ఎగరవేయడంలో సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని బహుజన విజ్ఞానవంతులు ఆలోచన. అగ్రవర్ణాలు ఉన్నతమైన శాసించే పదవుల్లో ఉంటూ బిసిలను ఆశించే క్రింది స్థాయి పదవులకే పరిమితం చేసి అవమానపరుస్తూ, మనోవేదనకు గురిచేసే మాటలు మాట్లాడుతున్నా తీరు నేటి పరిస్థితుల్లో మనందరం చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే స్వార్థపూరితమైన ఆలోచనాలకు స్వస్తి పలికి, నిస్వార్థంగా అన్ని సంఘాలు సమష్టిగా శ్రమిస్తే బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయవచ్చని పలు సంఘాలు కోరుకుంటున్నాయి. ప్రలోభాలకు, మోసపూరిత మాటలకు బానిసలు కాకుండా భవిష్యత్ బిసి తరాల ఉన్నతికై ఆలోచనాలు చేయాల్సిన అవసరం ఉంది. కనుమరుగు అవుతున్న బహుజన జాతుల కులవృత్తుల పరిరక్షణకై సమగ్రమైన, పటిష్టమైన సంస్కరణలు చేసేలా పోరాటలు చేయాల్సి ఉంది. చట్టసభల్లో కూడా బహుజనులకై సముచిత స్థానం కల్పించే దిశగా నూతన సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉంది.

# రంగనాయక సాగర్ నీటిపై రాజకీయం వద్దు .

**– రంగనాయక సాగర్ అవినీతిపై చర్చకు హరీష్ రావు సిద్దమా..?**

**– ఆంకర్ మధు.**




తొలిఅడుగు, చిన్నకోడూరు, జనవరి 20 : చిన్న కోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు మాట్లాడారు. రంగనాయక సాగర్ నీటిపై హరీష్ రావు వారి అనుచరులతో రంగనాయక సాగర్ నీటి ఘనత కెసిఆర్, హరీష్ రావు దక్కుతుందని తప్పుడు ప్రచారాలకు తెర లేపడం జరుగుతుంది అన్నారు. నిజంగా హరీష్ రావుకు రైతుల మీద ప్రేమ ఉంటే ప్రాజెక్టు కోసం సేకరించిన భూమిలో గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఏ విధంగా భూమిని కొనుగోలు చేయడం జరిగింది కేవలం హరీష్ రావు స్వార్థం కోసం మాత్రమే రైతుల పేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తారని మధు అన్నారు.హరీష్ రావు కొనుగోలు చేసిన భూమికంటే ఎక్కువ భూమి ఎలా తన ఫామ్ హౌస్ లో ఉంటుంది అని అన్నారు. రైతులను బెదిరించి అధికారుల ఒత్తిడి చేసి తన పేరు మీదికి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులు చేసిన భుదాందా మొత్తం బయటికి వస్తాయని అన్నారు. పూర్తిస్థాయి విచారణ పూర్తయిన వెంటనే హరీష్ రావు మరియు అతని అనుచరులు చిప్పకూడు తినడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు, వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి మహేష్, మండల సీనియర్ నాయకులు పాతూరు భూమిరెడ్డి, బచ్చ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భరత జాతి లబ్ధప్రతిష్టుడు

తొలిఅడుగు డెస్క్ : భారత దేశం ఔన్నత్యాన్ని విదేశాలకు చాటిచెప్పిన హిందూ సన్యాసి స్వామి వివేకానంద. తన భావాలను సమాజానికి పంచి, మేల్కొలిపిన మహామనిషి ఆయన. స్వదేశంలోనే కాక విదేశాలలోనూ తమ ఉపన్యాసాలతో జీవిత పరమార్థాన్ని బోధించి, ప్రజలను జాగృతం చేసిన ప్రాసం గి కుడు. వివేకానందుడు. పాశ్చాత్య దేశాలలో అడుగిడి, హిందూమత ప్రాశస్త్యాన్ని చాటి చెప్పిన మొట్ట మొదటి హిందూ సన్యాసి వివేకానందుడు. 1863 జనవరి 12న పుష్య బహుళ సప్తమి నాడు బ్రిటిష్ బెంగాలు ప్రెసిడెన్సీ లోని, పశ్చిమ బెంగాల్ నందలి నేటి కోల్కతాలో జన్మించాడు. నరేంద్ర నాథునిగా నామాంకితుడైన వివేకానందుడు, బాల్యం నుండి రోజూ ధ్యానం చేసేవాడు. సన్యాసుల పట్ల యోగుల పట్ల అమితమైన ప్రేమను చూపేవాడు. వారు ఏది అడిగినా ఇచ్చేవాడు. పువ్వు పుట్టగానే పరిమళం ఇస్తుందన్నట్లుగా చిన్ననాటినుండే, నిస్వార్థ గుణం ఆధ్యాత్మిక చింతనత అలవడ్డాయి. నరేంద్రుడు ఆట పాటలలో, చదువులో ముందుంటూ ఏకసంతాగ్రహిగా ఉండేవాడు. ఆయన జ్ఞాపక శక్తి అమోఘం. 1880 వరకు మెట్రిక్యులేషన్ పూర్తి చేసి కళాశాలలో చేరాడు. చరిత్ర, సైన్సు తోపాటు పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని ఆపోసన పట్టి, రోజురోజుకు జ్ఞాన తృష్ణ పెరుగుతూ, దైవం గురించి తెలుసు కోవాలని ఆసక్తి కనబరిచే వాడు. మూఢ నమ్మకాలను విడిచి పెట్టినా, సత్యాన్ని కనుగొనలేక పోయాడు. తన సందేహాలకు పండితులతో వాదనలు సంతృప్తిని ఇవ్వలేక పోయాయి. రామకృష్ణ పరమహంస తాను భగవంతుని కనుగొని ఉన్నానని చెప్పగా నరేంద్రుడు విన్నాడు. ఒకసారి మిత్రులతో కలిసి ఆయనను కలవడానికి దక్షిణేశ్వర్ వెళ్ళాడు. రామకృష్ణుడు భగవంతుని సంభాషణలో శిష్యులతో సంభాషిస్తూ ఉన్నాడు. నరేంద్రుని దృష్టి ఆయనపై పడి, కొద్దిపాటి మానసిక కల్లోలానికి లోనై, పాత జ్ఞాపకాలు ఏవో తట్టి లేపుతున్న అనుభూతికి గురయ్యాడు. నరేంద్రుని ఆకర్షణీయమైన రూపాన్ని చూసిన రామకృష్ణుడు, ఆశ్చర్యచకితుడై నీవు పాడగలవా? అని ప్రశ్నించి, నరేంద్ర నోట రెండు బెంగాలీ ఈ పాటలు విని, తాదాత్మ్యం చెంది, నరేంద్రుని తన గదికి తీసుకెళ్లి భుజం తట్టి ఇంత ఆలస్యమైనది ఏమిటి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసి చూసి అలసి పోతున్నా. నా అనుభవాలన్ని సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నా. నీవు సామాన్యుడు కావు. సాక్షాత్తూ దివి నుండి భువికి దిగి వచ్చిన దైవ స్వరూపుడవు. అని కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు రామకృష్ణుడు. తర్వాత మీరు భగవంతుని చూశారా అని నరేంద్రుడు ప్రశ్నించాడు. అవును చూసాను. అవసరమైతే నీకు చూపించగలను అన్నాడు రామకృష్ణుడు. నెల దాటాక ఒకరోజు రామకృష్ణుడు మంచంపై విశ్రాంతి తీసుకుంటూ ఉండగా, పక్కన కూర్చోమన్నాడు. అలాగే ధ్యానం లోకి వెళ్లి, నరేంద్రుడి ఒడిలో తన కాలును ఉంచాడు. అంతే... నరేంద్రుడికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నన్ను ఏమి చేస్తున్నారు? నా తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలి, అన్న నరేంద్రుని చూసి ఈ రోజుకి ఇది చాలు. అని కాలును తీశాడు. రోజులు గడిచేకొద్ది వారి మధ్య ఆకర్షణ అధికమై, విడిచి ఉండలేని స్థితికి చేరుకున్నారు. నరేంద్రుడు రామకృష్ణుని ముఖ్య శిష్యుడైనాడు. ఆయన చెప్పిన అన్నింటితో ఏకీభవించే వాడు కాదు. ఎప్పటికప్పుడు నరేంద్రుని రామకృష్ణుడు దారికి తెచ్చేవాడు. నెమ్మదిగా ప్రాపంచిక సుఖాలపై వ్యామోహం తగ్గి, సన్యాసత్వం వైపు మొగ్గు చూపాడు. తండ్రి మరణించగా విద్యాసాగర్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో చేరాడు. గురువుకు గొంతు క్యాన్సర్ సోకి ఆరోగ్యం క్షీణించింది. ఉద్యోగం మాని, గురువు శుశ్రూషలో నిమగ్నమయ్యాడు. మరణించ బోయే రోజున నరేంద్రుని పిలిచి, మృదువుగా తాకాడు. ఆధ్యాత్మిక శక్తులన్నీ శిష్యునికి ధారపోశాడు. రామకృష్ణుని మరణానంతరం, గంగా నది తీరాన రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు నరేంద్రుడు. మిగిలిన శిష్యులతో కలసి సన్యాసిగా మారి, ఆ మఠానికి నాయకుడయ్యాడు, అలా "వివేకానందుడు" అయినాడు. భారతదేశం గృహంగా, ప్రజలను సోదరులుగా భావించాడు. ఆస్తి అంతా ఒక కాషాయ వస్త్రం, కమండలం, శిష్యులు కలిగి, దేశమంతా పర్యటించాడు. పుణ్యక్షేత్రాలను సందర్శించాడు. నేలమీద నిద్రించాడు. ఆధ్యాత్మిక చర్చలతో కాలం గడిపాడు. మైసూరు మహారాజుతో పరిచయం కలిగి, పండితుల సభలో ఆయన చేసిన సంస్కృత ప్రసంగం మంత్ర ముగ్ధులను చేసింది. అమెరికా వెళ్లి వేదాంతాన్ని ప్రచారం చేసేందుకు, మహారాజు ఖర్చులు భరిస్తానన్నాడు. భాస్కర సేతుపతి పాలిత రామనాడును సందర్శించాడు. రామేశ్వరానికి వెళ్లి చివరకు కన్యాకుమారి చేరాడు. పాశ్చాత్య దేశాలకు వెళ్ళి, అక్కడ భారతదేశపు ఆధ్యాత్మిక విలువలను వారికి వివరించడం ప్రథమ కర్తవ్యంగా భావించాడు. దేశం నలుమూలల నుండి విరాళాలు సేకరించి, ప్రయాణానికి అవసరమైనవి తీసుకొని, 1893 మే 31 న బొంబాయి తీరం నుండి నౌకాయానం చేసి జూలైలో చికాగో చేరుకున్నాడు. ఒక మహిళ పరిచయం కాగా ఆమె ఇంట బస చేశాడు. హిందూ ధర్మం భారతీయ సంస్కృతిపై చిన్న సభలలో ప్రసంగాలు చేశాడు. హార్వర్డ్ విశ్వవిద్యాలయ గ్రీకు విభాగంలో ఆచార్యుడు జాన్ హెన్రీ రైట్ పరిచయ మయ్యాడు. 1893 సెప్టెంబర్ 11న, చికాగో సదస్సు ప్రారంభమైంది. అక్కడ చేరిన ప్రతినిధులలో ఆయన ఆయన చిన్నవాడు. ఉపన్యాసానికి ముందు సరస్వతి దేవిని, గురువును ప్రార్థించాడు. "అమెరికా దేశపు సోదరులారా" అని మధుర కంఠస్వరంతో అనగానే, సభ మూడు నిమిషాలు చప్పట్లతో మార్మోగింది. సమావేశానికి హాజరైన ప్రతివారు. ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు. వార్తా పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. అక్కడి ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. అనతి కాలంలోనే స్వామీజీకి ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. వాదనలో ఆయన్ను గెలిచే వారే లేకుండెను. హిందూ మతాన్ని వివరించ గల నైపుణ్యం, వికాస వంతమైన వ్యక్తిత్వంతో, హృదయాలను గెలవ గలిగాడు. స్వామీజీ వల్ల అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో, భారత దేశ గౌరవం పెరిగింది. ఎందరో శిష్యులైనా, ముఖ్యంగా మార్గరెట్ నోబుల్ అనే "సిస్టర్ నివేదిత" భారత దేశానికి వచ్చి ఉండి పోయింది. 1897 జనవరి 15 న మద్రాసు చేరాక రథం మీద ఊరేగించారు. "వ్యక్తి మోక్షమునకు, ప్రపంచ హితమునకు" అనే నినాదంతో, 1897 లో రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు. భవనాలను నిర్మించాడు. ఆయన నేర్పిన ముఖ్యాంశాలలో "జీవుడే దేవుడు" అనేది మంత్రంగా మారింది. పేదవారికి సేవను "దరిద్ర నారాయణ సేవ" గా ప్రతిపాదించాడు. రాను రాను అంతర్ముఖుడైనాడు. 1902 జూలై 4న యథా విధిగా శిష్యులకు బోధనలు చేశాడు. ఉల్లాసంగా గడిపి, రాత్రి తొమ్మిది గంటల సమయాన చిన్నగా అరిచి, లేచి కూర్చొని, దీర్ఘంగా శ్వాస పీల్చి, నెమ్మదిగా శాశ్వత నిద్రలోకి జారుకున్నాడు. "అందరూ అనుకుంటే నిజమైన స్వేచ్ఛ లభిస్తుంది". అనే వేదాంత తత్వానికి చెందిన మహా మనీషి వివేకానందుడు. సిద్ధాంతాలు, పిడి వివాదాలు, సంప్రదాయాలు, దేవాలయాలు, మొదలైన వాటి గురించి ఆలోచించకు. మనిషి హృదయాలలో దేదీప్య మానమైన ఆత్మతో పోలిస్తే ఎందుకూ అవి కొరగావు. ఆ వస్తువే "ఆధ్యాత్మిక శక్తి". దాన్ని మొదట సముపార్జించాలి. ప్రతి మతంలో సిద్ధాంతాల్లో ఎంతో కొంత మంచి ఉంటుంది. వాస్తవానికి అన్ని మతాలు ఒకే సనాతన ధర్మం యొక్క అంశాలు. మందలో ఉండకు. వందలో ఉండేందుకు ప్రయత్నించు ప్రయత్నం చేసి ఓడిపో, కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఉండిపోకు. మీ సహచరులకు నాయకత్వం వహించే తలంపు వద్దు. వారికి మీ సేవలు అందించాలి. ఇలా ఎన్నెన్నో హితవచనాలు బోధించాడు. భారత ప్రభుత్వం వివేకానందుని జన్మదినాన్ని, "జాతీయ యువజన దినోత్సవం"గా 1994 లో ప్రకటించింది. అటువంటి మనీషి యుగానికి ఒకరే పుడతారు. ఆయనను సజీవంగా చూస్తూ, బోధనలు వినడం, మనం చేసుకున్న పుణ్యం... అంటూ ఒక ఆంగ్ల పత్రిక వ్యాఖ్యానం స్వామీజీ వైశిష్ట్యాన్ని గుర్తు చేస్తుంది

# ఆఫీస్‌లో కూర్చుని వర్క్ చేసే అలవాటు ఉందా?



తొలిఅడుగు డెస్క్ : కొంతమంది ఆఫీస్ లో వర్క్ చేసేటప్పుడు సమయం మర్చిపోతారు. తాము ఎన్ని గంటలుగా ఒకే పొజిషన్లో కూర్చున్నారో కూడా పట్టించుకోరు. ఇలా గంటల తరబడి కుర్చీలో కూర్చుంటే త్వరలోనే మీ ఒంట్లోకి కొత్తకొత్త రోగాలు వచ్చి తిష్టవేస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.ఒక్కోసారి వెన్ను నొప్పి విపరీతంగా వేధిస్తుంది. నిజానికి వెన్ను, నడుము నొప్పి అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. ఎక్కువ సేపు కూర్చోవడం, ఎక్కువ సేపు నిలబడటం వల్ల నడుము నొప్పి వస్తుంది. చాలా మంది పనిలో పడి ఆఫీసుల్లోని కుర్చీలో గంటల తరబడి కూర్చుంటారు. అలాగే కూర్చీలో కూడా సరిగ్గా కూర్చోరు. ఆఫీసులో డెస్క్‌లో నిరంతరం పని చేస్తున్నప్పుడు చాలా మందికి అకస్మాత్తుగా వెన్ను, నడుము నొప్పి సంభవిస్తుంది. కొందరు దీనిని పెద్దగా పట్టించుకోరు. కానీ ఇదే పెద్ద పొరబాటు.

వెన్నునొప్పి రెండు మూడు రోజుల్లో తగ్గకపోతే జాగ్రత్త అవసరం. ఈ సమస్యతో బాధపడేవారు వీలైనంత త్వరగా డాక్టర్ వద్దకు వెళ్లాలి. వెన్ను, నడుము నొప్పి తగ్గించడానికి వైద్యులు మందులు సూచిస్తారు. మందులతోపాటు కొద్దిపాటి జాగ్రత్తలు కూడా తీసుకుంటే వెన్ను నొప్పి నుంచి సులువుగా బయటపడొచ్చు. వెన్ను, నడుము నొప్పితో బాధపడేవారు వైద్యుల సూచనల ప్రకారం.. కొన్ని సాధారణ యోగాసనాలు, స్ట్రెచ్‌లు చేస్తే తేలిగ్గా ఉపశమనం పొందవచ్చు. క్రమం తప్పకుండా రోజూ వ్యాయామం చేయడం వల్ల చక్కని ప్రయోజనం ఉంటుంది. గాయం కారణంగా వెన్నునొప్పి ఉంటే, ఐస్ కోల్డ్ కంప్రెస్ ఉపశమనాన్ని అందిస్తుంది.

# మొదటిసారి గృహ రుణం తీసుకుంటున్నారా?





తొలిఅడుగు డెస్క్ : : హోమ్ లోన్ తీసుకుంటున్నప్పుడు వడ్డీ రేటు మీ లోన్ కాలపరిమితి, ప్రాసెసింగ్ ఫీజులు, లోన్ నిబంధనలు మొదలైన వాటిపై ఎక్కువ రుణదాతలు అందించే డీల్‌లను ఎల్లప్పుడూ సరిపోల్చండి. లోన్ రేటులో స్వల్ప వ్యత్యాసం కూడా లోన్ వ్యవధిలో చాలా వరకు ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది. సొంత ఇల్లు ఉండాలనేది ప్రతి భారతీయుడి కల. కానీ ప్రతి ఒక్కరూ ఇల్లు కొనేందుకు బ్యాంకు నుంచి గృహ రుణం తీసుకుంటారు. అందువల్ల కొత్త గృహ కొనుగోలుదారులకు గృహ రుణం అత్యంత ప్రాధాన్య ఎంపికలలో ఒకటి. అయితే, హోమ్ లోన్ ప్రక్రియ ద్వారా వెళ్లడం కొంచెం సవాలుగా ఉంటుంది. ముఖ్యంగా మొదటిసారి రుణం తీసుకునే వారికి. మీరు మొదటి సారి గృహ రుణం తీసుకుంటున్నట్లయితే, గృహ రుణం తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. గృహ రుణం కోసం దరఖాస్తు చేయడానికి ముందు, మీరు అర్హత సాధించారని నిర్ధారించుకోవడానికి క్రెడిట్ స్కోర్ అవసరాలను తనిఖీ చేయండి. మీ క్రెడిట్ స్కోర్ మీ రుణ అర్హత, వడ్డీ రేటుపై ప్రభావం చూపుతుంది. అందుకే మీరు 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోర్‌ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మీ స్కోర్ తక్కువగా ఉంటే, రుణం కోసం దరఖాస్తు చేయడానికి ముందు దాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోండి. హోమ్ లోన్ తీసుకునేటప్పుడు మీ ఆర్థిక సామర్థ్యాన్ని ముందుగానే అంచనా వేయండి. మీ హోమ్ లోన్ ఈఎంఐ, మీ నెలవారీ ఆదాయంలో 40% మించకూడదు. అందుకే మీ ఆదాయం ఆధారంగా మీరు ఎంత రుణం తీసుకోవచ్చో లెక్కించండి. మీరు ఎంత రుణం తీసుకోవాలో అంచనా వేసేటప్పుడు రిజిస్ట్రేషన్, పన్నులు, బీమా మొదలైన అదనపు ఖర్చులను గుర్తుంచుకోండి. రుణ ప్రక్రియలో భాగంగా, రుణదాతలు సాధారణంగా ఆస్తి విలువలో 10-20% వరకు డౌన్ పేమెంట్‌ను అడుగుతారు. మిగిలిన మొత్తాన్ని రుణంగా ఇవ్వగా, డౌన్ పేమెంట్‌ను రుణగ్రహీత భరించాలి. మీ డౌన్ పేమెంట్ ఎక్కువైతే మీ లోన్ ఈఎంఐ, వడ్డీ తగ్గుతుంది. అందుకే మీరు రుణాన్ని ఖరారు చేసినట్లయితే, డౌన్ పేమెంట్ కోసం ప్లాన్ చేయడం ప్రారంభించండి. హోమ్ లోన్ తీసుకుంటున్నప్పుడు వడ్డీ రేటు మీ లోన్ కాలపరిమితి, ప్రాసెసింగ్ ఫీజులు, లోన్ నిబంధనలు మొదలైన వాటిపై ఎక్కువ రుణదాతలు అందించే డీల్‌లను ఎల్లప్పుడూ సరిపోల్చండి. లోన్ రేటులో స్వల్ప వ్యత్యాసం కూడా లోన్ వ్యవధిలో చాలా వరకు ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది. ప్రకటనలో చూపించే వాటితో పాటు, రుణం ఎల్లప్పుడూ స్పష్టంగా పేర్కొనని అనేక నిబంధనలు, షరతులతో వస్తుంది. అయితే రుణగ్రహీతగా మీరు లోన్ నిబంధనల ఫైన్ ప్రింట్‌ని చదవాలి. తద్వారా మీరు ఏ ఖర్చులు ఇమిడి ఉంటారో మీకు తెలుస్తుంది. ఆలస్య చెల్లింపు, లోన్ ముందస్తు చెల్లింపు లేదా లోన్ ఏదైనా ఇతర అంశాలకు సంబంధించినది కావచ్చు.

# తగ్గిన బంగారం ధరలు...



తొలిఅడుగు, హైదరాబాద్ :: బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. వరుసగా ధరలు పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. అయితే.. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయన్న విషయం తెలిసిందే.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. తాజాగా.. గోల్డ్, సిల్వర్ ధరలు స్వల్పంగా తగ్గాయి.. సోమవారం (20 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల పసిడి ధర రూ.81,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.96,400 లుగా ఉంది. బంగారంపై రూ.10 మేర.. వెండిపై రూ.100 మేర ధర తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.74,490, 24 క్యారెట్ల ధర రూ.81,250 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.74,340, 24 క్యారెట్లు రూ.81,100 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

# సామాన్యులకు బడ్జెట్ ఎందుకు ముఖ్యం.. మంత్రి నిర్మలమ్మ అంచనాలు ఏంటి?



తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రజల జీవితాన్ని సులభతరం చేసేందుకు పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది కాకుండా, మీడియా కథనాల ప్రకారం.. ఆదాయపు పన్నుకు సంబంధించిన నిబంధనలను కూడా ప్రభుత్వం మార్చవచ్చు. తద్వారా ఈ వ్యవస్థ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. దీనిలో దేశవ్యాప్తంగా ప్రజలు, యువత, రైతులు, మహిళలు, వ్యాపారవేత్తలు అభివృద్ధిని ఆశిస్తున్నారు. జిడిపి వృద్ధి రేటు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ప్రభుత్వం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు. దీనిని ఎదుర్కోవడం ప్రభుత్వానికి పెద్ద సవాలు. అయితే వీటన్నింటి మధ్య సామాన్యులు అంటే మధ్యతరగతి వారు బడ్జెట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రభుత్వ బడ్జెట్ 2025పై మధ్యతరగతి ప్రజలు భారీ అంచనాలతో ఉన్నారు. మెరుగైన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నారు. మెరుగైన విద్య, భద్రత కూడా ఆశిస్తున్నారు. 2025 బడ్జెట్‌లో ప్రభుత్వం ఏం ప్రకటించనుంది? భారతదేశం ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. అయితే, గత కొన్ని రోజులుగా విడుదల చేసిన డేటా దేశానికి ఆందోళన కలిగిస్తుంది. గత త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి 5.4 శాతానికి చేరుకుంది. వినియోగం కూడా తగ్గింది. మధ్యతరగతి ప్రజలలో విపరీతమైన వినియోగం ఉంది. అధిక ద్రవ్యోల్బణం రేట్లు సబ్బు నూనె నుండి కార్ల వరకు అన్నింటి ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల బడ్జెట్ నుండి మధ్యతరగతి అతిపెద్ద నిరీక్షణ పన్నులలో కోత, తద్వారా వారు తక్కువ ఖర్చు చేయాలి. అలాగే వారి ఆదాయంలో కొంత ఆదా చేయాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి, వినియోగాన్ని పెంచడానికి సంవత్సరానికి రూ. 15 లక్షల వరకు సంపాదించే వ్యక్తులపై పన్ను తగ్గింపును ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇదే జరిగితే లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలుగుతుంది. ఇంకా పన్ను చెల్లింపుదారులకు ప్రాథమిక మినహాయింపు పరిమితిని కనీసం రూ. 50,000కి పెంచవచ్చు.

# ట్రంప్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖేష్ అంబానీ, నీతా!

తొలిఅడుగు డెస్క్ : : ట్రంప్ మూడురోజుల ప్రమాణస్వీకార సంబరాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఫ్లోరిడా నుంచి వర్జీనియాలోని స్టెర్లింగ్‌లో ఉన్న ట్రంప్.. ఇప్పటికే నేషనల్ గోల్ఫ్ క్లబ్‌కు చేరుకుని విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ అభిమానులు బాణసంచా కాల్చారు. ఈ విందుకు ముఖేష్ అంబానీ, నీతా అంబానీలు హాజరయ్యారు. వాషింగ్టన్ డీసీలో అమెరికా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు ఏర్పాటు చేసిన విందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ హాజరయ్యారు. ఈ ప్రత్యేక సందర్భంలో ప్రపంచంలోని అతిపెద్ద పారిశ్రామికవేత్తలు, ప్రపంచ వ్యాపార ప్రముఖులు, ట్రంప్ మంత్రివర్గంలోని నామినేటెడ్ సభ్యులు పాల్గొన్నారు. వీ3వీ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ బన్సాల్, ట్రిబెకా డెవలపర్స్ వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా వంటి ఇతర భారతీయ పారిశ్రామికవేత్తలతో పాటు అంబానీ కుటుంబం ఈ విందులో కనిపించింది. భారత్‌లో ట్రంప్ టవర్స్ ఏర్పాటులో కల్పేష్ మెహతా కీలక భాగస్వామి. ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న చిత్రాలలో, అంబానీ, నీతా అంబానీలతో పోజులివ్వడాన్ని చూడవచ్చు. అలాగే ప్రమాణ స్వీకారానికి ముందు ట్రంప్ ను ముఖేష్ అంబానీ, నీతా అంబానీలు కలిశారు. ఈ సందర్భంగా ముఖేష్ అంబానీ నల్లటి సూట్ ధరించగా, నీతా అంబానీ పొడవాటి ఓవర్ కోట్‌లో పట్టు చీరతో కనిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఇది కాకుండా,ఆమెజాన్.కామ్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్క్ జుకర్‌బర్గ్ కూడా కనిపించారు. కల్పేష్ మెహతా ట్రంప్, అతని కుటుంబంతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. 45, 47వ అధ్యక్షుడితో ఈ అద్భుతమైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగమైనందుకు గౌరవంగా ఉందని చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ తన భార్య మెలానియాతో కలిసి బాణాసంచా కాల్చి ఆనందిస్తున్న వీడియోను కూడా షేర్ చేశారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# 'కన్నప్ప' ప్రమోషన్స్ ప్రారంభం

తొలిఅడుగు, సినిమా : విష్ణు మంచు 'కన్నప్ప' చిత్రం ప్రమోషన్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇటీవల బెంగళూరులో ఈవెంట్ నిర్వహించారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విష్ణు సినిమా విశేషాలు మాట్లాడారు. 'కన్నప్ప ప్రమోషన్స్‌ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ మొదటిసారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివ రాజ్ కుమార్ చేశారు. తెలుగులో బాపు రమణ దర్శకత్వంలో కృష్ణంరాజు భక్త కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతున్నాం. ఈ తరానికి ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏమిటో క్లియర్‌గా చూపించాలనే ఈ సినిమా చేస్తున్నాం. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. నాకు ఈ కన్నప్ప ఎంతో ప్రత్యేకం' అన్నారు.

# భారీ అంచనాల ముంగిట తండేల్



తొలిఅడుగు, సినిమా : సంక్రాంతి కానుకగా ప్రతి సంవత్సరం ఏవో కొన్ని సినిమాలు రిలీజ్ అవుతూనే ఉంటాయి. ఈ సంవత్సరం సంక్రాంతి మూడు బడా సినిమాలు విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు అందరి చూపు తండేల్ సినిమాపైనే పడింది. యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య నటిస్తున్న తాజా చిత్రం తండేల్. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయింది. ఈ సినిమాకు చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. నాగచైతన్య సరసన హీరోయిన్గా సాయి పల్లవి అద్భుతంగా నటించింది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ ప్రేక్షకుల్లో భారీగా అంచనాలను పెంచేస్తున్నాయి. వాలెంటైన్స్ వీక్ లో ఫిబ్రవరి 7, 2025న ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా రానుంది. దీంతో ఈ సినిమాపై అభిమానుల లోనే కాకుండా, ట్రేడ్ లోను భారీగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే తండేల్ సినిమా నుంచి విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి ట్రేమండస్ రెస్పాన్స్ వస్తోంది.టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా.... బుజ్జి తల్లి, నమో నమః శివాయ పాటలు చాట్ బస్టర్ గా నిలిచాయి. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఇదంతా సినిమా చుట్టూ బలమైన ఆశలను పెంచుతోంది. బాక్సాఫీస్ వద్ద కచ్చితంగా మ్యాజిక్ చేస్తుందని నమ్మకాన్ని కలిగిస్తోంది. గతంలో నాగచైతన్య, సాయి పల్లవి కలిసి నటించిన "లవ్ స్టోరీ" సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. రాజు, బుజ్జి తల్లి అని ఇద్దరి మధ్య జరిగే అద్భుతమైన గ్రామీణ ప్రేమ కథతో సినిమా విడుదల కాబోతోంది.

# డాకు మహారాజ్ సక్సెస్ మీట్ ఎక్కడ?




తొలిఅడుగు, సినిమా: నందమూరి బాలయ్య హీరోగా డైరెక్టర్ బాబి డైరెక్షన్లో వచ్చిన డాకుమహారాజ్ చిత్రం భారీ బడ్జెట్ తో హై యాక్షన్ ఎంటర్టైన్మెంట్ గా తరకెక్కించారు. ఇందులో హీరోయిన్స్ గా శ్రద్ధ శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ వంటి వారు నటించారు. స్పెషల్ సాంగులో బాలీవుడ్ బ్యూటీ కనిపించింది. ఈ సంక్రాంతికి విడుదలైన డాకు మహారాజ్ సినిమా మొదటి షో నుంచి సూపర్ హిట్టుతో దూసుకుపోయి . రూ.100 కోట్ల క్లబ్లో చేరింది. ఐదు రోజుల్లోనే 114 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ కలెక్షన్స్ కాబట్టి బాలయ్య కెరియర్ లోనే మంచి విజయాన్ని అందించిన చిత్రంగా డాకు మహారాజ్ నిలిచింది. మొదట్లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ని రాయలసీమలోని అనంతపురంలో చాలా గ్రాండ్గా చేయాలనుకున్నారు. కొన్ని కారణాల చేత ఈవెంట్ క్యాన్సిల్ అయ్యింది. అయితే ఇప్పుడు తాజాగా నందమూరి బాలకృష్ణ డాకు మహారాజ్ సినిమా సక్సెస్ ఈవెంట్లో మాట్లాడుతూ.. జనవరి 22న అనంతపురంలో డాకు మహారాజ్ విజయోత్సవాన్ని చాలా గ్రాండ్గా జరుపుతామని తెలియజేశారు. తాను ఎక్కువగా దైవాన్ని నమ్ముతానని అలాగే తన తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందాల్సిందే.. కలమ్మ తల్లి ఆశీర్వాదంతో ఇవన్నీ కలిగితేనే ఒక డాకు మహారాజు అంటూ వెల్లడించారు. తనకు ఇది వరుసగా నాలుగో విజయమని కోవిడ్ సమయంలో అఖండ సినిమా విడుదల చేసి మంచి విజయాన్ని అందుకున్నామంటూ తెలిపారు. ఆ సమయంలో ప్రేక్షకులు థియేటర్స్ కు వస్తారనే ధైర్యాన్ని ఇతర సినిమాలకు కలిగించింది తమ సినిమానే అంటూ తెలియజేశారు బాలయ్య.

# చిరు తర్వాత వెంకీనే..



తొలిఅడుగు, సినిమా : టాలీవుడ్ సీనియర్ హీరోల్లో అనేక రికార్డు మెగాస్టార్ చిరంజీవి పేరు మీదే ఉన్నాయి. ఒకప్పుడు ఆయన చూసిన వైభవమే వేరు. 'ఖైదీ నంబర్ 150'తో రీఎంట్రీ ఇచ్చాక కూడా ఆయన రికార్డుల పరంపర కొనసాగించారు. సీనియర్ హీరోల్లో ఎవరికీ సాధ్యం కాని 100 కోట్ల షేర్‌ను అందుకున్నారు. అలాగే 'వాల్తేరు వీరయ్య'తో రూ.200 కోట్ల గ్రాస్ మార్కును టచ్ చేసిన తొలి సీనియర్ హీరోగానూ రికార్డు సృష్టించారు. ఇప్పుడు విక్టరీ వెంకటేష్ ఒకేసారి చిరుకు సాధ్యమైన రెండు ఘనతలనూ అందుకుంటుండడం విశేషం. సంక్రాంతికి రిలీజై అదిరిపోయే వసూళ్లతో సాగిపోతున్న ఆయన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' మూడో రోజుకే వంద కోట్ల గ్రాస్ మార్కును టచ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడా చిత్రం రూ.200 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని కూడా దాటేస్తోంది. ఆల్రెడీ ఈ చిత్రం రూ.100 కోట్ల షేర్ క్లబ్బులోకి కూడా అడుగు పెట్టింది. టాలీవుడ్ సీనియర్ హీరోల్లో చిరుకు మాత్రమే సాధ్యమైన రూ.100 కోట్ల షేర్, రూ.200 కోట్ల గ్రాస్ మార్కును ఒకేసారి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో అందుకున్నాడు వెంకీ. 'సంక్రాంతికి వస్తున్నాం' ఊపు చూస్తుంటే సీనియర్ హీరోల్లో హైయెస్ట్ గ్రాసర్‌గా నిలవడం కూడా లాంఛనమే. ఈ మూవీ బాక్సాఫీస్ డ్రీమ్ రన్ ఇలాగే కొనసాగితే ఫుల్ రన్లో రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని కూడా అందుకోవడం కష్టమేమీ కాదు. ఆదివారం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఓవర్సీస్‌లో సైతం హౌస్ ఫుల్ వసూళ్లతో దూసుకెళ్తోందీ చిత్రం. వచ్చే వారం చెప్పుకోదగ్గ కొత్త సినిమాలేవీ లేవు కాబట్టి రెండో వీకెండ్ అయ్యే వరకు ఈ సినిమా ఊపు కొనసాగడం ఖాయం. ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా కోసం క్యూలు కడుతుండడంతో ఫుల్ రన్ వసూళ్లు ఊహించని స్థాయిలో ఉండబోతున్నాయి.

# ఆ సినిమా తనది కాదు..



తొలిఅడుగు, సినిమా
గౌతమ్ మీనన్.. గత పాతికేళ్లలో సౌత్ ఇండియా నుంచి వచ్చిన గ్రేట్ డైరెక్టర్లలో ఒకడు. కాక్క కాక్క, ఏమాయ చేసావె, వేట్టయాడు విలయాడు, ఎన్నై అరిందాల్ లాంటి క్లాసిక్స్ అందించిన దర్శకుడతను. తక్కువ సినిమాలతోనే లెజెండరీ స్టేటస్ అందుకున్న ఈ దర్శకుడు.. అరంగేట్రం చేసిన పాతికేళ్ల తర్వాత కూడా ట్రెండీగా సినిమాలు తీస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నాడు.ఐతే తాను గతంలో డైరెక్ట్ చేసిన ఓ సినిమాతో తనకు సంబంధం లేనట్లు తాజాగా గౌతమ్ మీనన్ చేసిన కామెంట్ సంచలనం రేపుతోంది. గౌతమ్.. ధనుష్ హీరోగా 'ఎన్నై నొక్కి పాయుం తోటా' అనే సినిమా తీశాడు. గౌతమ్ గత కొన్ని చిత్రాల మాదిరే ఇది కూడా విడుదల విషయంలో సమస్యలు ఎదుర్కొని ఆలస్యంగా, 2019లో విడుదలైంది. కానీ బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రం డిజాస్టర్ అయింది. ఇందులో గౌతమ్ మార్కు కనిపించలేదన్న విమర్శలు వచ్చాయి. అందుకు తగ్గట్లే ఇప్పుడు ఆ సినిమాను గౌతమ్ డిస్ ఓన్ చేసుకోవడం గమనార్హం. తన దర్శకత్వంలో మమ్ముట్టి హీరోగా రానున్న కొత్త చిత్రం 'డొమినిక్' విడుదల నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ధనుష్‌తో తన సినిమా గురించి అడిగితే షాకింగ్ కామెంట్స్ చేశాడు గౌతమ్ మీనన్. "మీరు ఏ సినిమా గురించి మాట్లాడుతున్నారు? ఆ సినిమా గురించి నేను మరిచిపోయాను. దాని గురించి నాకు ఏమీ గుర్తు లేదు. అందులోని ఒక పాట మాత్రమే గుర్తుంది. అది నా సినిమా కాదు.

# పాకిస్తాన్ ఘన విజయం




తొలిఅడుగు, వెస్టిండీస్ : వెస్టిండీస్‌తో జరిగిన తొలిటెస్ట్‌లో పాకిస్తాన్ 127 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. లో స్కోరింగ్ టెస్ట్‌లో పాకిస్తాన్ స్పిన్నర్లు వెస్టిండీస్‌ను కట్టడి చేశారు. పాకిస్తాన్ నిర్దేశించిన 251 పరుగుల లక్ష్య ఛేదనలో విండీస్ 123పరుగులకే ఆలౌటైంది. పాక్ స్పిన్నర్లు సాజిద్ ఖాన్(5/50), అబ్రార్ అహ్మద్(4/27), నౌమన్ అలీ చెలరేగడంతో విండీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 123 పరుగులకే కుప్పకూలింది. విండీస్‌ను గెలిపించేందుకు విండీస్ బ్యాటర్ అలిక్ అథనాజ్(55) అర్ధసెంచరీకి తోడు క్రెయిగ్ బ్రాత్‌వైట్ (12), మికైల్ లూయిస్ (13), టెవిన్ ఇమ్లాచ్ (14), కెవిన్ సింక్లెయిర్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కీసీ కార్తీ 6, జస్టిన్ గ్రీవ్స్ 9, కవెమ్ హాడ్జ్, మోటీ, వార్రికన్ డకౌటయ్యారు. అంతకుముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 137 పరుగులకే కుప్పకూలింది. నౌమన్ అలీ (11-2-39-5), సాజిద్ ఖాన్ (12-0-65-4), అబ్రార్ అహ్మద్ (1.2-1-6-1) విండీస్ నడ్డి విరిచారు. విండీస్ ఇన్నింగ్స్‌లో 10, 11వ నంబర్ ఆటగాళ్లు వార్రికన్ (31 నాటౌట్), జేడన్ సీల్స్ (22) మాత్రమే 20కి పైగా పరుగులు చేశారు. బ్రాత్‌వైట్ (11), కెవిన్ సింక్లెయిర్ (11), మోటీ (19) రెండంకెల స్కోర్లు చేయగా.. మికైల్ లూయిస్ (1), కీసీ కార్తీ (0), కవెమ్ హాడ్జ్ (4), అలిక్ అథనాజ్ (6), జస్టిన్ గ్రీవ్స్ (4), టెవిన్ ఇమ్లాచ్ (6) సింగిల్ డిజిట్ స్కోర్లకే టపా కట్టేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సాజిద్ ఖాన్‌కు దక్కింది. ఈ గెలుపుతో రెండు టెస్ట్ మ్యాచ్‌లల సిరీస్‌లో పాక్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో టెస్ట్ ఇదే వేదికగా జనవరి 25 నుంచి ప్రారంభం కానుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే ఆస్ట్రేలియాకు బిగ్ షాక్..




తొలిఅడుగు,ఆస్ట్రేలియా : ఛాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా సన్నద్ధమైంది. ఫిబ్రవరి 22న లాహోర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగే ఈ టోర్నీలో ఆస్ట్రేలియా జట్టు తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు, ఆస్ట్రేలియా జట్టు రెండు టెస్టులు, రెండు వన్డేల సిరీస్ కోసం శ్రీలంకలో పర్యటించనుంది. దీని కారణంగా ఆస్ట్రేలియా జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. ఈ పర్యటనలో గాయపడిన పాట్ కమిన్స్ స్థానంలో కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్ కూడా గాయపడ్డాడు. చీలమండ గాయంతో బాధపడుతున్న కమిన్స్ స్థానంలో శ్రీలంక పర్యటనలో స్మిత్ జట్టుకు నాయకత్వం వహించాడు. జనవరి 29 నుంచి శ్రీలంకతో ఆస్ట్రేలియా తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. అయితే, అంతకు ముందు స్మిత్ గాయపడ్డాడు. బిగ్ బాష్ లీగ్ సందర్భంగా స్మిత్ మోచేయికి గాయం కావడంతో శ్రీలంకతో సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా ఆందోళన చెందుతోంది. స్మిత్‌కు మోచేతి సమస్య కారణంగా ఇబ్బంది పడినట్లు హిస్టరీ ఉందనే సంగతి తెలిసిందే. సిడ్నీ థండర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరపున ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అతని కుడి చేతికి తగిలింది. 2019 సంవత్సరంలో, గాయం కారణంగా అతనికి శస్త్రచికిత్స జరిగింది. ఈ గాయం కారణంగా, దుబాయ్‌లోని జట్టు శిక్షణా శిబిరానికి స్మిత్ వెళ్లడం వాయిదా పడింది. ఎందుకంటే, అతను నిపుణుల నుంచి తదుపరి సలహా తీసుకోనున్నాడు. అతను ఈ వారంలోనే బయలుదేరే అవకాశం ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది. ఒకవేళ గాయం కారణంగా స్మిత్ శ్రీలంకతో టెస్టు ఆడలేకపోతే.. ట్రావిస్ హెడ్‌కి తొలిసారి టెస్టు కెప్టెన్‌గా మార్గం తెరుచుకుంటుంది. ఈ టూర్‌లో లెఫ్టార్మ్ స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమన్ ఆడగలడని ఆస్ట్రేలియా భావిస్తోంది. అయితే, అతను గత వారం కుడి బొటనవేలులో ఫ్రాక్చర్‌తో ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆస్ట్రేలియా-శ్రీలంక జట్ల మధ్య జనవరి 29 నుంచి గాలెలో తొలి టెస్టు, ఫిబ్రవరి 6 నుంచి రెండో టెస్టు జరగనుంది. ఆ తర్వాత రెండు వన్డే మ్యాచ్‌లు ఫిబ్రవరి 12, 14 తేదీల్లో కొలంబోలో జరగనున్నాయి.

# బీసీసీఐ సెలెక్టర్లను ఏకిపారేసిన యూవీ తండ్రి..




తొలిఅడుగు, : ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో సంజూ శాంసన్, మహ్మద్ సిరాజ్ ఎంపిక కాలేదు. ఇద్దరూ టీమ్ ఇండియాలో ఎంపిక కావడానికి పెద్ద పోటీదారులుగా ఉన్నారు. కానీ, సెలెక్టర్లు ఈ స్టార్లకు చోటు ఇవ్వలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియాలో 24 ఏళ్ల ఆటగాడిని చేర్చాలని యువరాజ్ సింగ్ తండ్రి, మాజీ క్రికెటర్ యోగరాజ్ సింగ్ సమర్థించారు. ఇంకా వన్డేల్లో అరంగేట్రం చేయని యువ ఆటగాడు అభిషేక్ శర్మను భారత జట్టులో చేర్చుకోవాలని యోగరాజ్ సింగ్ కోరుతున్నాడు. యోగరాజ్ సింగ్ ప్రముఖ ఆటగాడు యువరాజ్ సింగ్ తండ్రి, మాజీ క్రికెటర్. యోగరాజ్ కూడా టీమ్ ఇండియా కోసం కొన్ని మ్యాచ్‌లు ఆడాడు. కానీ, అతని క్రికెట్ కెరీర్ చాలా త్వరగా ముగిసింది. యోగరాజ్ తరచుగా క్రికెట్‌కు సంబంధించిన సమస్యలపై మాట్లాడటం కనిపిస్తుంది. ఇప్పుడు అతను ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్ ఇండియాను ప్రకటించిన తర్వాత అభిషేక్ శర్మకు మద్దతు ఇచ్చాడు. ×ూచీతో యోగరాజ్ మాట్లాడుతూ.. 'విషయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఇది సరైన మార్గం. చెడు సమయాలను ఎదుర్కొంటున్న ఆటగాళ్లకు మేం మద్దతు ఇవ్వాలి. అభిషేక్ శర్మ కూడా జట్టులో ఉండాలని నేను చెబుతున్నాను. ఎందుకంటే, అతను భవిష్యత్తులో పెద్ద ఆటగాడు కాబోతున్నాడు. అతను నేర్చుకోవడానికి ఇది గొప్ప అవకాశం' అంటూ చెప్పుకొచ్చాడు. అభిషేక్ శర్మ ఇంకా ఏ వన్డే మ్యాచ్ ఆడలేదు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా వన్డేల్లో అరంగేట్రం చేయలేదు. ఇప్పుడు అతను ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోకి ఎందుకు ఎంపికయ్యాడు? ఇతర ఫార్మాట్లలో అతని అద్భుతమైన ప్రదర్శన దీనికి సాధారణ సమాధానం. 2024 సంవత్సరంలో, జైస్వాల్ భారత్ తరపున అత్యధిక టెస్టు పరుగులు చేసిన, అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్. టీ20 క్రికెట్‌లోనూ తన సత్తా చాటుకున్నాడు. అభిషేక్ ఇప్పటివరకు భారత్ తరపున టీ20 క్రికెట్ మాత్రమే ఆడాడు. జైస్వాల్‌తో పోలిస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అతనికి తక్కువ అనుభవం కూడా ఉంది. అయితే ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోవడం జైస్వాల్‌కు కష్టమే. అతను రోహిత్ శర్మ లేదా శుభ్‌మన్ గిల్‌కు బ్యాకప్‌గా మాత్రమే

# ఓ ఇంటివాడైన నీరజ్ చోప్రా

తొలిఅడుగు, : భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా పెళ్లి బంధంతో ఓ ఇంటివాడయ్యాడు. హిమానీతో నీరజ్ చోప్రా వివాహం రెండు రోజుల క్రితం జరగ్గా.. ఈ విషయాన్ని నీరజ్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. పెళ్లి ఫొటోలను సోషల్ మీడియా వేదికగా నీరజ్ చోప్రా షేర్ చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. ఇరు కుటుంబాలకు చెందిన వారు, సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి జరిగినట్లు తెలుస్తోంది. తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినట్లు నీరజ్ పేర్కొన్నాడు. సోనీపట్ ప్రాంతానికి చెందిన హిమానీ ప్రస్తుతం అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. నీరజ్ చోప్రా వరుసగా రెండుసార్లు ఒలింపిక్స్ (టోక్యో, పారిస్)లో జావెలిన్ త్రోలో పతకాలు కైవసం చేసుకోవడం తెలిసిందే. తన మ్యారేజ్‌కు సంబంధించి ఎలాంటి ముందస్తు ప్రకటన చేయని నీరజ్ చోప్రా.. ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వేదికగా పెళ్లికి సంబంధించి 3 ఫొటోలను షేర్ చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. ఇందులో తన తల్లితో దిగిన ఓ ఫొటో కూడా ఉంది. కొత్త జంటకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, ప్రముఖులు విషెస్ తెలియజేస్తున్నారు.

